# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,30 సెప్టెంబర్ 2024




# సర్కారు కాలువ బ్రిడ్జి పైనుండి దూకిన విద్యార్థి





### గల్లంతు అయిన బాలుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు
### శోకసముద్రంలో తల్లిదండ్రులు

**కైకలూరు,మేజర్‌న్యూస్:** కొల్లేటికోట శ్రీ పెద్దింటమ్మ వారిని దర్శించుకునేందుకు ఏలూరు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సిద్దు తండ్రి రామకృష్ణగా గుర్తించారు. పదవ తరగతి చదువుకుంటున్న సిద్దు సర్కారు కాలువ దగ్గరకు వచ్చి బ్రిడ్జి పై నుండి కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.కొల్లేరులో ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిలో విద్యార్థి ఆచూకీ కనిపించకపోవడంతో పోలీస్ సిబ్బంది బోటు సాయంతో బాడీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక కూటమి నాయకులు తెలుగు దేశం పార్టీ వడ్డీ సాధికారక కన్వీనర్ బలే ఏసు రాజు గ్రామ సర్పంచ్ బలే సముద్రుడు, సైదు బాలాజీ, కొల్లి రాంబాబు కలిసి సంఘటన స్థలానికి చేరుకొని శోకసముద్రంలో ఉన్న తల్లిదండ్రులను ఓదార్చారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వసతి గృహాలను తనిఖీ చేసిన న్యాయమూర్తులు



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :**ఉన్నత రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్10వఅధనపు జిల్లా న్యాయమూర్తి పి.విజయదుర్గ మొగల్తురు గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ ను, అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్).కె.శ్రీనివాస్,బి.సి బాలుర హాస్టల్‌నుతనిఖీచేశారు.ఈకార్యక్రమంలోఇరువురు కలిసి సీతారాం పురం లోని మిషన్ ఆఫ్ హోప్ చిల్డ్రన్ హోంను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశించిన వివరాలను వసతి గృహాల వార్డెన్‌ల నుంచి,బాల బాలికలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల గదులు, వంటశాల, మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయం, మెడికల్, తదితర అంశాలు స్వయంగా పరిశీలించి నమోదు చేసుకున్నారు.సాంఘిక సంక్షేమవసతి గృహాల్లో సరైన వసతులు లేకపోవడం, బాత్రూంలుఅపరిశుభ్రంగా ఉండడం, కనీసం మౌలిక సదుపాయాలు అయిన మంచి నీటి సరఫరా, నిద్రపోవడానికి కూడా సరిపడినంత స్థలం లేకపోవడం , డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం గుర్తించారు. ప్రభుత్వం ఇస్తున్న మెనూ ప్రకారం ప్రతీ రోజు పిల్లలకు ఆహారం అందిస్తే బాల బాలికలు మంచి ఆరోగ్యంగా ఉంటారని,వార్డెన్‌లకు, వంట చేసే వారికి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం రూరల్ సర్కిల్ ఇనస్పెక్టర్ జి.దుర్గాప్రసాద్,మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి.వాసు లీగల్ సర్వీసెస్ సభ్యులు చల్లా దానయ్య నాయుడు, యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, కె.కరుణ కుమార్ పాల్గొన్నారు.

### టిడ్కో సమస్యలు పరిష్కరించి లబ్ధిదార్లకు

# అందించేందుకు కృషి

**పాలకొల్లు పట్టణాభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు**
**- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా.పొంగూరి నారాయణ**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు పట్టణములో పలు అభివృద్ధి పనులు, నిలిచిపోయిన టిడ్కో పనులు పర్యవేక్షణ నిమిత్తం ఆదివారం విచ్చేసిన రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా.పొంగూరి నారాయణ టిడ్కో గృహ నిర్మాణాలను పరిశీలించిన అనంతరం పత్రికా విలేఖర్లు సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతి మహిళ వారి కుటుంబంతో ఆనందంతో ప్రభుత్వము నిర్మించి ఇచ్చిన ఇళ్ళలో ఉండాలనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆకాంక్ష అని, దీనికి అనుగుణంగా ఎంత ఖర్చు అయినా పరవాలేదని ముఖ్యమంత్రి తెలపడంతో షన్వాన్ టెక్నాలజీతో నిర్మించడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణములలో ప్రధాన ద్వారం టేకు దర్వాజా, 2/2 నాణ్యమైన టైల్స్, వంటింట్లో కిచెన్ గట్టుకు బ్లాక్ గ్రానైట్ రాయి, తదితర సామాగ్రిని వినియోగించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో టిడ్కో గృహ నిర్మాణాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, మంజూరైన గృహాలు కూడా తగ్గించారని, పేదలు నిరు పేదలుగా ఉండాలనే ఆలోచన గత ముఖ్యమంత్రిది అన్నారు.

2019లో రూ.5,360 కోట్లు నిధులు మంచినీటి పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని, వెంటనే ప్రభుత్వం మారడంతో ఈ నిధులలో ఒక్క రూపాయి కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదని, మార్చి 2024తో నిధులు కాల పరిమితి ముగిసిందన్నారు. ఇలాంటి నిర్లక్ష్యం ఏ ముఖ్యమంత్రి చేయరన్నారు. ఇప్పుడు మళ్లీ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటంతో ఒక సంవత్సరం కాల పరిమితిని పెంచడం జరిగిందన్నారు.ఆ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన అన్ని గృహాలకు మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయడంతోపాటు, పాలకొల్లులో ప్రతిగృహానికి మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గత ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసిందని, అయినా ఇచ్చిన వాగ్దానం మేరకు ఒక్కొక్క కార్యక్రమాన్ని అమలు చేసుకుంటూ వస్తున్నామని, దీనిలో భాగంగా దీపావళికి. మూడు గ్యాస్ సిలిండర్లు అందించే పథకంపై కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. మీ శాసనసభ్యులు చొరవ, కటోర దీక్షతో బుడమేరు వరద గండిని పూడ్చి అజిత్ సింగ్ నగర్ ప్రాంతాన్ని ముంపు బారి నుండి కాపాడగలిగారన్నారు.

పాలకొల్లు అభివృద్ధికి పలు ప్రతిపాదనలను నాముందుఉంచారని, పట్టణ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను పూర్తి నిర్లక్ష్యం చేసి, పేదవారికి దూరం చేసిందన్నారు. సుమారు 85 నుండి 90శాతం వరకు పనులు పూర్తయి చిన్నచిన్న పనులు పూర్తయితే గృహ నిర్మాణాలు ప్రారంభించుకునే దశలో ఉన్నాయని, వాటిని పూర్తి చేయడానికి పురపాలక శాఖమంత్రి ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంద న్నారు. ముఖ్యంగా ఇక్కడ సముదాయంలో అంగన్వాడి సెంటర్, ప్రైమరీ హెల్త్ సెంటర్, షాపింగ్ కాంప్లెక్స్ , బ్యాంకులు, ఏటీఎంలు ఏర్పాటు, తదితర మౌలిక వసల అభివృద్ధికి నిధులను మంజూరు చేసి సహకరించాలని కోరారు. పాలకొల్లు అభివృద్ధి గత ఐదు సంవత్సరాలుగా కుంటుపడిందని, ఈ విషయమై నా కుటుంబ సభ్యులతో సహా ఎన్నో దీక్షలు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జనసేన ప్రతినిధి బన్నివాసు, బిజెపి ప్రతినిధి కపర్ది, స్థానిక నాయకులు జక్కంపూడి కుమార్, పెచ్చేటి బాబు, కే.విజయభాస్కర్, సూర్యనారాయణ రాజు, పెద్దిరాజు, జీవి, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు కల్తీ విషయంలో బాధ్యులను శిక్షించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయపై ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌లో హిందూ సంఘాలు, కూటమి పార్టీల ఆధ్వర్యంలోధర్నా జరిగింది.ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పశ్చాత్తాప దీక్షకు మద్దతుగా పలు హిందూ సంఘాలు వారి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు రాజకీయాలకు అతీతంగా హిందూ బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా హిందువులు అతి పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదంలో నెయ్యి వాడకంలో జంతు కళేబరాల అవశేషాలను ఉపయోగించి హిందువుల మనోభావాలు దెబ్బ తినే తీరుకు నిరసనగా ఈ ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీనికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే వారిని బహిరంగంగా శిక్షించి హిందువుల మనోభావాలను కాపాడి హిందూ సమైక్యత జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.కొంతమంది తమ తమ స్వలాభం కోసం మతమార్పిడులు చేసి నూతన వరవడిని అవలంబిస్తున్నారని దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎన్.ఎస్. సుబ్రహ్మణ్యం,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రాజనాల రామచంద్ర రావు,వేణు, విశ్వహిందూ పరిషత్ నాయకులు గద్దం నాగరాజు, దొడ్ల శ్రీనివాస్,హిందూ ధర్మా రక్షా సమితి రాష్ట్ర శ్రీ స్వామీ,జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధానకార్యదర్శి కావూరి వాణిశ్రీ, కోశాధికారి పైడి లక్ష్మణరావు, కార్యదర్శి బొత్స మధు,మీడియా ఇంచార్జ్ జనసేన రవి,1 టౌన్ మహిళ ప్రధాన కార్యదర్శి వెలగా గాయత్రి, వీర మహిళలుతాబేలు హిమబిందు, తుమ్మపాల ఉమాదుర్గ,జనసేన నాయకులు బోండారామునాయుడు, జగపతి మనోహరం స్వామి, బెజవాడనాగభూషణం,కన్నప్రసాద్,పవన్,బుద్ధనాగేశ్వరరావు, గొడవర్తి నవీన్,కోలా శివ,ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీవిక్రమ్ కిషోర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన దాన భాస్కర్,ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాది రాంబాబు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్, రాష్ట్ర లీగల్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ ఇలకుర్తి రాజశేఖర్,మరకరామకృష్ణ,శ్రీకృష్ణదేవరాయలు,గణపతి,మహిళా మోర్చాజిల్లాప్రధానకార్యదర్శి ఇలపకుర్తి కుసుమకుమారి పాల్గొన్నారు

## టిడిపి విస్తృతస్థాయి సమావేశానికి తరలిరావాలి

**- కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు**



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** అక్టోబర్ 1న కైకలూరు సీతారామ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 3:30 గంటలకు నిర్వహించే తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి కైకలూరు,కలిదిండి, ముదినేపల్లి, మండవల్లి మండలాలమండలపార్టీ అధ్యక్షులు, కార్యద ర్శులు,క్లస్టర్ యూనిట్ సభ్యులు, బూత్ కమిటీలసభ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమం ప్రధాన ఏజెండా పార్టీ సభ్యత్వాలు నమోదు, గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు చేపట్టుటగురించి. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లాపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, రాష్ట్ర, నియోజక వర్గం పరిశీలకులు ఎం పార్థసారథి, రాష్ట్రపార్టీ కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్, పలువురు ప్రముఖులుపాల్గొంటారని ఈకార్యక్రమా నికి అందరూ హాజరు కావాలని నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు కోరారు.

## తూర్పు తాళ్లు నుండి తిరుపతికి కాలినడక



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని తూర్పు తాళ్లు గ్రామం నుండి తిరుపతికి కాలినడకన పవన్ కళ్యాణ్ అభిమాని బయలుదేరాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నుండి పవన్ కళ్యాణ్ గెలిస్తే కాలినడకన తిరుపతి వస్తానని రావూరి వీరవెంకటసత్యనారాయణ మొక్కుకున్నాడు. ఎన్నికల అనంతరం కుటుంబంలో ఇబ్బందిరావటంతో శనివారం మధ్యాహ్నం ఆయన బయలుదేరాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, పెద్ద ఎత్తున గ్రామస్తులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొని సాగనంపారు. వెంకటేశ్వర స్వామి మాల ధరించి బయలుదేరిన సత్యనారాయణ సూర్య ప్రతినిధితో మాట్లాడారు.తిరుపతి చేరుకునేందుకు పది రోజులు పడుతుందని మొక్కు తీర్చుకున్నానంతరం స్వగ్రామానికి తిరిగి వస్తానని తెలిపారు.

# గొప్ప వామపక్ష మేధావి సీతారామ్ ఏచూరి
# సంస్మరణ సభలో పలువురు నివాళులు



నర్సాపురం,మేజర్‌న్యూస్:భారతదేశ రాజ్యాంగ రక్షణ కోసం, లౌకిక శక్తులను ఏకం చేస్తూ భారత రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న సి.పి.ఎం.ప్రధాన కార్యదర్శి, వామపక్ష మేధావి సీతారాం ఏచూరి మృతి తీరనిలోటు అని పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సి.పి.ఎం.ప్రధాన కార్యదర్శి సీతారాం సంస్మరణ సభ స్థానిక అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రం లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.పి.ఎం.రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ విద్యార్థి గా ఉన్నపుడే ఏచూరి భారత సమాజం పట్ల పూర్తి అవగాహన ఏర్పరచుకున్నారన్నారు.దేశ సామాజిక అసమానతలను అధ్యయనం చేసిన ఏచూరి విద్యార్థిగా పలు ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. సి.పి.ఎం.నాయకునిగా పలు ప్రజా సమస్యలకు పరిష్కారం చూపిన ఆదర్శ ప్రజా నాయకుడని కొనియాడారు. దేశంలో మతన్మోదానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని ఆయన సాగించారన్నారు. యు.పి.ఏ. ప్రభుత్వ హయాంలో ప్రత్యామ్నాయ ప్రజానుకూల విధానాలను రూపొందించి వాటిని అమలు చేయించారని గుర్తు చేసారు. సి.పి.ఐ.రాష్ట్ర సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ ఏచూరి మృతితో భారతదేశం గొప్పవామపక్ష మేధావిని కోల్పోయిందన్నారు . నరసాపురం మాజీ శాసన సభ్యులు బందారు మాధవనాయుడు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషించిన ఏచూరి తెలుగువారు కావడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.ఏచూరి విద్యార్థి ఉద్యమంలో చేసిన పోరాటాలుఎంతోస్ఫూర్తిని ఇచ్చేవన్నారు .సభకు సి.పి.ఎం.జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు కవురు పెద్దిరాజు అధ్యక్షత వహించారు. సభలో రెడ్డప్ప ధవేజీ, చౌకడిపో డీలర్ల సంఘం అధ్యక్షులు అధికార ఏసు, వేములదీవి మాజీ సర్పంచ్ అడ్డాల శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ నాయకులు కానూరి బుజ్జి, న్యాయవాది పూరిళ్ళ శ్రీనివాస్, సి.పి.ఎం .నాయకుల ముచ్చర్ల త్రిమూర్తులు, పుగాకు పూర్ణ తదితరులు మాట్లాడారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


## ఖోఖో పోటీల్లో సత్తా చాటిన హీల్ విద్యార్థులు



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఈ నెల 22 నుండి 25వ తేది వరకుహైదరాబాద్ - బాచుపల్లి ఆర్.ఎస్. విజ్ఞానజ్యోతి పాఠశాల లోనిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్ సెవెన్ కోకో ఛాంపియన్షిప్ -2024 పోటీల్లో మండలం లోని తోటపల్లి లో గల హీల్ పారడైజ్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ప్రథమ మరియు తృతీయ స్థానాలు సాధించినట్లు హీల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి. సాయి బాబు తెలిపారు. అండర్ 14, అండర్ 17, మరియు అండర్ 19 సంవత్సరాల లోపు విభాగాలలో మొత్తము 244 పాఠశాలలు ఈ ఛాంపియన్షిప్ పోటీల్లో లో 244 పాఠశాలలు పాల్గొనగా అండర్ 14 విభాగంలో హీల్ స్కూల్ బాలికలు మొదటి బహుమతిని సాధించగా,బాలురు మూడవ బహుమతిని సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో హీల్ కార్యదర్శి తాతిలేని లక్ష్మీ, ఫెసిలిటీస్ డైరెక్టర్ టి.భాస్కర్ సీఈఓ కూరపాటి.అజయ్ కుమార్, ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు యు.మణి కుమారి, ఎం.హరీష్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు ఎస్. నాగరాజు, సిహెచ్. దాసు, శ్రీనివాసరెడ్డి,టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పతకాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# నరసాపురం రాజకీయాల్లో 'సోదరులే' కీలకం !






**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తికి శాసనసభ సమావేశాలు, మంత్రులతో పనులు,అభివృద్ధి కోసంఅటు ఇటు తిరగటం ఇలా అనేక పనులు ఉండటం వల్ల నియోజకవర్గంలోని ప్రజల సమ స్యలు తెలుసుకునేందుకు,వారికి అవసరమయ్యేవివిధ రకాల పనులను చక్కబెట్టేందుకు ప్రత్యామ్నాయంగా ఒక మనిషి అవసరం ఉంటుంది. నర్సాపురం నియోజకవర్గంలో1989లోకొత్తపల్లి సుబ్బారాయుడు మొదటిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు.94లో కూడా మరోసారిగెలిచి మంత్రిగా కొనసాగారు. అప్పటినుండి ఆయన సోదరుడు జానకిరామ్ స్థానిక సమస్యలు, నిరంతరం ప్రజలను కలవడం, వారికి వచ్చే సమస్యలపై సలహాలు సూచనలు, అధికారులతో మాట్లాడటం తదితర విషయాలపై దృష్టి సారించారు.96లో సుబ్బారాయుడు ఎంపీగా ఎన్నికకా వడంతో అదే ఏడాది జరిగిన ఉప ఎన్నికలో జానకిరామ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక ఆయన ఫుల్ టైం రాజకీయాల వైపు దృష్టి సారించి నియోజకవర్గంలో కీలకంగా వ్యవహరించారు. 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో బండారు మాధవనాయుడు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన సోదరుడు బండారు రాజా పటేల్ నాయుడు అన్ని విషయాలు తానై చక్రం తిప్పేవారు. ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ చైర్మన్గా ఆయనకు అధికారిక పదవి అప్పజెప్పడంతో మరింత కీలకంగా వ్యవహరించారు. ఇక 2019లో జరిగిన ఎన్నికలలో ముదునూరి ప్రసాదరాజు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయనకు సోదరులు లేనప్పటికీ సోదర సమానుడైన ప్రభుత్వ ఉద్యోగి శ్రీనివాస రాజును పిఏగా నియమించుకున్నారు.

ప్రసాద్ రాజు ప్రభుత్వ విప్‌గా కూడా నియమితులు కావడంతో శ్రీనివాసరాజు అన్ని విషయాలను చక్కబెట్టే వారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బొమ్మిడి నాయకర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి తరుపున ఆయన విజయం సాధించారు. ఎమ్మెల్యే సోదరుడు సునీల్ నాయకర్ నియోజకవర్గంలో కీలకంగా వ్యవహరి స్తున్నారు. ఆయనకు త్వరలో అధికారిక పదవి కూడా కట్టబెట్టబో తున్నారని ప్రచారం జరుగుతుంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యేల సోదరులు పరిపాలనలో కీలకంగా వ్యవహరించటం 1994నుండి కొనసాగుతుంది.


# చరిత్ర గలది - స్మారకంగా మార్చండి

**1913 నాటి బ్రిటిష్ పోలీస్ స్టేషన్..ఠీవీగా నిలబడి ఉన్న చరిత్ర ఆనవాలు**
**నాటి జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌ను.. నేటి తరానికి చరిత్ర ఆనవాళ్లుగా చూపిద్దాం**






జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్: చరిత్ర కలది - స్మారకంగా మారిస్తే నేటి తరానికి మన చరిత్ర ను చెప్పే సజీవ సాక్ష్యంగా ఉంటుంది ఈ పోలీస్ స్టేషన్ భవనం. 1913లో బ్రిటిష్ వారి ఆధీనంలో నిర్మితమైన జీలుగు మిల్లి పోలీస్ స్టేషన్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు అనుచరుడు సోయం గంగులను ఈ స్టేషన్ కు బందీగా తీసి వచ్చినట్లు గ్రామస్తులు పేర్కొంటారు. గతమెంతో ఘన కీర్తి అన్నట్లు మన భారతీయుల పోరాటపటమకు ఇటువంటి చిహ్నాలే సజీవ సాక్షా లుగా నిలుస్తాయి. అంతేకాకుండా జీలుగుమిల్లి స్టేషన్ బ్రిటిష్ పాలన నుండి భారత ప్రభుత్వం పాలనలో 1994 వరకు ఈ పోలీస్ స్టేషన్ సేవలందించింది. ఒకపక్క తెలంగాణ రాష్ట్రం రజాకర్ల పాలనలో ఉండే దని,జీలుగుమిల్లి భారత ప్రభుత్వం పాలనలో ఉంటూ రాకపోకల కు శత్రువులను అడ్డుకునేందుకు ఈ స్టేషనే ఆధారంగా ఉండేదని చెబు తుంటారు. పోలీస్ స్టేషన్‌ను నిర్మించి ఇప్పటికీ 111 సంవత్సరాలు గడి చినఉంది.మరమ్మతులు చేస్తే చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలబడటమే కాకుండా నేటి తరానికి స్వాతంత్ర పోరాట చరిత్రను బ్రిటిష్ వారి పాల నను గుర్తు చేసేందుకు సజీవ సాక్షాలను చూపిన వారము అవుతామని గ్రామస్తులు సూచిస్తున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఈ భవనాన్ని గతంలో పోలీస్ ఉన్నతాధి కారి దీనిని పరిశీలించి స్మారకంగా చేయా లని సంకల్పించి నప్పటికీ బదిలీపై అధి కారి వెళ్లిపోవడంతో వారి ఆలో చన ఆగిపోయింది. ప్రసుతం భవనం చుట్టూ కొద్దిపాటి పిచ్చి మొక్కలు ఉన్నాయి వాటిని శుభ్రం చేసి కొద్దిపాట నిధులు ఖర్చు చేస్తే బ్రిటిష్ నాటి నుంచి 90వ దశకం వరకు సేవలందించిన పోలీస్ స్టేషన్‌ను చరిత్రకు ఆనవాలుగా నిలిపేం దుకు అవకాశం ఉంటుందంటున్నారు . ప్రస్తుతం జీర్ణావస్థలో ఉన్న దీనిని పాడు బడిన భవనంగా చూస్తున్న నేటి తరానికి దాని ఘన చరిత్రను వివరించే ందుకు అధికారులు ప్రజాప్రతి నిధులుచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతు న్నారు.ఈ భవనానికి మరమ్మతులు జరుగుతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## వైభవంగా గంగానమ్మ అమ్మవారి జాతర

ఏలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కొత్తపేట 35,40 వ డివిజన్లలో వేంచేసియున్న గౌరీ పరమేశ్వర ఆలయంలో ఉప ఆలయం గంగానమ్మ అమ్మవారికి అధ్యక్షులు బుగ్గ నాగరాజు ఆధ్వర్యంలో మహిళా భక్తులచే అమ్మవారికి 108 కళాశాలతో స్నాన సంబరాలు జరిగాయి. ఆలయ ప్రాగణ మంతా అమ్మ వారి నామస్మరణతో మారు మ్రోగింది.యావన్మంది మహిళల భక్తులతో పిండి వంటలతో వండిన పదార్థాలతో, పులిహోర,చక్కరపొంగలి, దద్ధోజనం,పానకం, చలివిడి,వడపప్పు, కొబ్బరికాయలు, అరటి పళ్ళు,చీర,జాకెట్టు, గాజులు,పసుపు,కుంకుమలతో మంగళ వాయిద్యాలతో నగరపురవీధులలో అమ్మవారి నామస్మరణతో ఆలయానికి విచ్చేసి పుట్టినింటి నుండి తెచ్చిన నైవేద్యాన్ని అమ్మ వారికి సమర్పించి.నీరాజన మంత్ర పుష్పాలుసమర్పించారు.అమ్మవారికి ఆలయానికి వివిధ రకాల పువ్వులతో చేసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గొంతేన రామకృష్ణ మల్లి మొగ్గల సుధాకర్,తాబేలు కుమార్,దేవతోటి ప్రసాద్, సేనాపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఐకి సోమరాజుచెరువు గ్రామ నాయకుల అభినందనలు



పెనుగొండ,మేజర్‌న్యూస్:పెనుగొండ గ్రామనూతన సిఐగాబాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ రాయుడును పెనుగొండ మండలం సోమరాజు చెరువు గ్రామ పంచాయితీ సర్పంచ్ దంపన బోయిన రూపవతి హరిబాబు మరియు నాయకులు దంపనబోయిన వెంకటేశ్వరరావు ,గణపతి రావు ,బాలకృష్ణ మర్యాదపూర్వకంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ రాయుడును కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ట్రాఫిక్ ఇబ్బందులపై సీఐకి వివరించి చర్యలు చేపట్టాలని నాయకులు వినయ పూర్వకంగా తెలియజేశారు.

# టిడ్కో గృహాలే నా తొలి ప్రాధాన్యత




**మంత్రి నిమ్మల రామానాయుడు అంటే నాకు ప్రత్యేక అభిమానం**
**రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టరు పి.నారాయణ**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పురపాలక సంఘం అధికారులతో కలిసి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పాలకొల్లు అభివృద్ధి పనులపై సమీక్షించారు. పట్టణంలో మిగిలి ఉన్న వివిధ అభివృద్ధి పనులు, త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, శానిటేషన్, తదితర అభివృద్ధి కార్యక్రమాలుపై మంత్రి నారాయణకు, మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ పాలకొల్లు పట్టణంలో టిడ్కో గృహాలు పూర్తి చేయడంతో పాటు, పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించి నిరుపేదలందరికీ స్వంత ఇంటికల నిజం చేస్తామన్నారు. హాస్పటల్, అంగన్వాడీ సెంటరు ,షాపింగు మాల్, రైతు బజారు,ఎటిఎం, తదితర ప్రజలకు అవసరం అయిన వాటిని ఏర్పాటు చేస్తామన్నారు.పురపాల సంఘానికి త్రాగునీరు, డ్రైనేజీ, శానిటేషన్, వీధిలైట్లు ప్రధాన దృష్టి పెడితే పురపాలక సంఘం ప్రజలు సంతృప్తి చెందారని ఫిర్యాదులు అనేవి ఒక్కటి కూడా రావన్నారు. లోటు బడ్జెట్ ఉంది కనుక ప్రస్తుతం సాయం చేసిన సిబ్బం దిని పెంచే కన్నా ఆధునిక టెక్నాలజీ, సీపింగ్ యంత్రాలు ఉపయోగించి పట్టణాల శానిటేషన్ కు ఉపయోగించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక అన్న క్యాంటీన్ తప్పనిసరిగా ఉండాలని, పశ్చిమ గోదావరి జిల్లాలో ఉండి, ఆచంట నియోజక వర్గాలకు అన్న క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు సి.నాగారాణికి మంత్రి సూచించారు. పాలకొల్లు పురపాలక సంఘానికి అవసరమైన నిధులను సమకూర్చి, వచ్చే నెలలో శంకుస్థాపనకు వస్తానని అన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు పట్టణానికి అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలనకు ఆహ్వాని ంచగా వచ్చినందుకు మంత్రి పి.నారాయణకు ధన్యవాదాలు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గ ప్రజలు మూడవసారి శాసనసభ్యులుగా నన్ను గెలిపించారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి రుణం తీర్చుకోవాలని నా తపన అన్నారు. 40 వేలు జనాభాకు తగ్గట్టుగా త్రాగునీటి సరఫరా ఉందని, ప్రస్తుత జనాభా అనుగుణంగా మంచినీటి చెరువులు, వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. టిడ్కో గృహాలు పూర్తి స్థాయిలో గృహప్రవేశాలు జరిగితే పట్టణానికి అయిదు నుండి ఆరు వార్డులు పెరుగుతాయన్నారు. అందుకు తగ్గట్టుగా నిధులు, మున్సిపల్ సిబ్బంది పోస్టులు మంజూరు చేయాలన్నారు.ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికీ కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. రూరల్ గ్రామంలో ఒక అన్న క్యాంటీన్ మంజూరు చెయ్యాలని కోరారు. ఇండ్ల స్థలాలకు గత ప్రభుత్వం పనికిమాలిన స్థలాలు ఇచ్చిందని, ఆ లబ్ధిదారులకు వేరేచోట ఇంటి స్థలాలను ఇచ్చే అవకాశం కల్పించాలన్నారు. టిడ్కో గృహాలు పూర్తి చేసి అఖరు ఇంటివరకు ఇంటి తాళాలు ఇచ్చి, నిరుపేదలు అందరితో గృహా ప్రవేశాలు చేయించి స్వంత ఇంటికలను నిజం చెయ్యాలని మంత్రి రామానాయుడు కోరారు. సమావేశంలో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి,అంగర రామ్మోహన్, డైరెక్టర్ ఆఫ్ టౌన్స్ ,కంట్రీ ప్లానింగు అధికారి ఆర్.జె. విద్యులత, నూతన ఆర్డీవో దాసి రాజు, వివిధ శాఖలు జిల్లా అధికారులు,పురపాలక సంఘం కమీషనరు బి.విజయ సారథి, మునిసిపల్ అధికారులు, నాయ కులు జీవీ, పేచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, కర్నేని రోజారమణి, జక్క పూడి కుమార్, ధానాని సూర్య ప్రకాష్, వట్టం గణేష్, బిరుదుకోట శేఖరు, మల్లంపల్లి పకీరు బాబు, పీతల శ్రీనివాస్, చినమిల్లి గణపతి రావు, మునిసిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఏలూరులో ఉచిత గుండె పరీక్ష వైద్యశిబిరం



ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు స్థానిక జిల్లా ఆర్యవైశ్య సంఘం మరియు ఏలూరు లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె వ్యాధి శిబిరం కాంటినెంటల్ హాస్పిటల్స్ హైదరాబాద్,ఏలూరు సిరి సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ డాక్టర్ ప్రసన్న కుమార్ వారి సహకారంతో మన ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దివ్వెల జయ బాబు ఆధ్వర్యంలోఆదివారం ఉదయం పది గంటల నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రం నందు,అలాగే ఈదర సుబ్బమ్మ దేవి హై స్కూల్ ప్రాంగణంలో ఉచిత గుండె వైద్య శిబిరాలను ఏర్పాటు చేసామన్నారు. ఈకార్యక్రమాన్ని ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) గారు ప్రారంభించారు. శిబిరంలో గుండె వ్యాధులకు సంబంధించి నటువంటి టెస్టులురక్త పరీక్షలు,ఈ.సి.జి.,ఎకో.,వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి అధ్యక్షులు దివ్వెల జయ బాబు గారి సౌజన్యంతో ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి సుబ్బారావు,ఎం.చలపతిరావు, కందిబాలకృష్ణ,మద్దుల రవి కుమార్, బచ్చు విష్ణు,మానే పల్లి.రామారావు,చందులూరి సుధీర్,పి.రత్న కుమార్, పి.లక్ష్మీనారాయణ, ఎల్.వెంకటేశ్వరరావు,టి.వి.కె.మోహన రావు,పిల్లా.గోపాల్,ఏ.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



**కుక్కునూరు,మేజర్‌న్యూస్** :ఐటిసి(బిఎంఎస్) మహిళా సమితి ఆధ్వర్యంలో శనివారం సీతారామనగరంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాలు,పెన్నులు,క్యారం బోర్డ్స్,క్రికెట్ కిట్స్, ఉచితముగా అందించారు. అలాగే ఐటిసి బిఎంఎస్ భద్రాచలం మహిళా సమితి ఆధ్వర్యంలో పిల్లలకు ఆట స్థలం,అలాగే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరుగుదొడ్లు సౌకర్యం కల్పిస్తామని బిఎంఎస్ మహిళా సెక్రటరీ రేష్మ శర్మ తెలిపారు.మంచిగా చదువుపై శ్రద్ధపెట్టి చదివే పేద విద్యార్థులకు భవిష్యత్తులో అనేక సౌకర్యాలు కల్పిస్తామని ఐటిసి(బిఎంఎస్)సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్ మహిళా సెక్రటరీ రేష్మి శర్మ,సభ్యులు లక్ష్మీ రాంబాబు,అల్కా ప్రఫుల్, శైలజ,వీరితోపాటు ఐటిసి ఉద్యోగి శేషు,బొల్లా రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు రఘు కుమార్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలు తొలగిస్తున్న రూరల్ పంచాయితీ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధిలో గల బ్రాడీపేట బైపాస్ రోడ్డు నందు, పెనుమదం రోడ్డు నందు రోడ్లకు ఇరువైపులా ఉన్న ఏపుగా ఎదిగిన పిచ్చి మొక్కలను పంచాయతీ సిబ్బంది తొలగించారు, దగ్గరుండి పనులను రూరల్ పంచాయతీ సిబ్బంది జక్కంపూడి రాంబాబు పనులు చేయించారు,

## కె.ఆర్ పురం ఎస్టిసి ప్రకటనకు సిపిఎం ఖండన

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎల్టీర్ కేసుల్లో ఎస్టీసీ తీర్పులు అంతిమం కాదు అభ్యంతరాలు ఉంటే పైకోర్టుకు అప్లై చేసుకోవచ్చు అంటూ వివరణ ఇచ్చిన కెఆర్‌పురం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌జి శ్రీనుకుమార్ వ్యాఖ్యలను సిపిఎం జిల్లాకమిటీ ఖండించింది.ఈ మేరకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి ఏరవి ప్రకటన విడుదల చేశారు.తాను గిరిజనేతరులు ఇచ్చిన లంచాలకు కక్కుర్తిపడి తప్పుడు తీర్పులిచ్చి కావాలంటే పైకోర్టుకు వెళ్లొచ్చని చెప్పటం అహంకారపూరితమని అన్నారు

ఈయనకు గిరిజనులు అంటే ఏమాత్రం లెక్కలేనితనం వ్యక్తం అవుతుందన్నారు తాంబూ లాలు ఇచ్చేసాం తన్నుకు చావండి అన్నట్టు ఈయన ఏకపక్షంగా తప్పుడు తీర్పులిచ్చి కావాలంటే పైకోర్టుకి వెళ్ళమని ఉచిత సలహాలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. ఇకనైనా కలెక్టర్ జోక్యం చేసుకుని శ్రీనుకుమార్ ఇచ్చిన తీర్పులపై సమగ్ర విచారణ జరపాలని రవి కోరారు.

## కాపులు సమిష్టి విజయానికి కేరాఫ్ అడ్రస్ : ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు, మేజర్‌న్యూస్:** కాపులు సమిష్టి విజయానికి కేరాఫ్ అడ్రస్ అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) వ్యాఖ్యానించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపి కూటమి ప్రభుత్వ పాలన వందరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏలూరులో కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో అన్న క్యాంటిన్ల నిర్వహణ నిమిత్తం 50వేల రూపాయల చెక్కును సంఘ నాయకులు ఎమ్మెల్యే చంటికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ కేవలం వందరోజుల్లోనే 15కోట్ల రూపాయల పనులను నియోజకవర్గానికి అందించి తాను ఏలూరు అభివృద్ధికి తొలిమెట్టును అధిగమించానని సంతోషం వ్యక్తం చేశారు. కాపులంతా సమైక్యంగా శ్రమిస్తేనే సమిష్టి విజయం సాధ్యమని స్పష్టం చేశారు. ఏలూరు కార్పొరేషన్‌కు పదవుల కేటాయింపులో తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఒక పదవిని కట్టబెట్టేందుకు ఎంతో ఆలోచన చేశానని, పనిపట్ల తనకున్న నిబద్ధతను రుజువు చేసుకున్నారు. తన తాత, తండ్రి, సోదరులు వారి జీవితకాలంలో ఏలూరుకు చేసిన అభివృద్ధిని తాను ఈ ఐదేళ్ళలో చేయాలనే తలంపునే సంకల్పంగా ఎంచుకుని ముందుకెళ్తున్నానని ఆయన ఉద్ఘాటించారు. తన ముందుచూపుకు ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద మంచి గుర్తింపు లభించిందన్న ఆయన,, ఇదే ప్రోత్సాహాన్ని అందిస్తే రెట్టించిన ఉత్సాహంతో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శ్రీరాములు,కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, ఎఎంసీ మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, కాపు సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 13వ తేదీ వరకు పవర్ పేట రైల్వే గేట్ మూసివేత

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఈనెల 30వ తేదీ ఉదయం 7 గంటల నుండి అక్టోబర్ 13వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు వరకు రైలు పట్టాలు మరమ్మత్తులు నిమిత్తం ఏలూరు నగరంలోని పవర్ పేట రైల్వే గేట్ ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ప్రకటించారు. అందువల్ల ఈ రైల్వే గేట్ మీదుగా జరిగే రాకపోకలను దారి మళ్లించుకోవాలని సంబంధిత అధికారులను ఎస్ఈ కోరారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ నుండి అధికారిక ఆర్డర్‌ను సంబంధిత అధికారులకు ఈనెల 28వ తేదీన పంపించారు.

## డా.బాలచందర్‌కు జాషువా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** డా.బాలచందర్‌ను జాషువా తెలుగు బుక్‌ఆఫ్‌వరల్డ్ రికార్డు పురస్కారంతో విజయవాడలో సత్కరించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్వికెపీ కళాశాల పాలకవర్గం, ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

## ముదినేపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా రజిత



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్** : ముదినేపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా సిహెచ్ రజిత బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎన్ మధుబాబు కృష్ణాజిల్లా కొతవరంకి బదిలీపై వెళ్లారు.ఈ కార్యాలయంలో బాధ్య తలు తీసుకున్న సిహెచ్ రజిత కృష్ణాజిల్లాలో మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్‌గా చేశారు. సీనియర్ అసిస్టెంట్ వి వీరాస్వామి , జూనియర్ అసిస్టెంట్ కె గణేష్ లు బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సబ్ రిజిస్ట్రార్ రజితను సిబ్బంది అభినందించారు.

## గుండె వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి
### బిజెపి కన్వీనర్ సతీష్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి, వాతావరణ కాలుష్యం, తదితర సమస్యలతో ఎక్కువమందికి గుండె సంబంధిత వ్యాధులు సంక్రమిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్ అన్నారు. ఆదివారం ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా గన్నాబత్తుల సత్యవతి ఆధ్వర్యంలో బ్రాంచ్ స్కూల్ సమీపంలో ఏర్పాటుచేసిన ఉచితగుండె వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగాసతీష్ మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులైన ఎకో, ఈసీజీ తదితర 3వేలు ఖరీదు చేసే పరీక్షలను ఉచితంగా చేసి మందులు అందిం చడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ వైద్య శిబిరంలో నియోజ కవర్గ నుండి పెద్ద ఎత్తున హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లనుఆయన అభినందించారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు (పివిఆర్),కంచర్ల నాగేశ్వరరావు, కౌన్సిలర్ బొమ్మిడి సూర్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**పెనుగొండ,మేజర్‌న్యూస్:**ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్త,మిని అంగన్‌వాడీ కార్యకర్త ,సహాయకుల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో ఎ.కృష్ణకుమారి ఓ ప్రకటనలో కోరారు. మల్లిపూడి (ఎస్సి),జిలంచెరువు(పెనుగొండ) (ఓపెన్) ,కట్టా వారి పాలెం (నడిపూడి)(బిసి– బి),ఆలమూరు (ఎస్సి) ,ములపర్రు (ఓపెన్) ,ఆచంట చినపేట(ఎస్సి) ,కోన బోతులగుంట (బిసి– బి) నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు.అక్టోబర్ 5 సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.స్థానికురాలుగా వివాహితై ఉండాలి. పదో తరగతి ఉత్తీర్ణత సాధించాలన్నారు. 1 జూలై 2024 నాటికి 21 ఏళ్లు నుంచి 35 ఏళ్లు ఉండాలన్నారు. విద్యార్హతలతో ఐసీడీఎస్ పెనుమంట్ర కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆమె కోరారు.

# అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి





**ఏలూరు,మేజర్ న్యూస్:** హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఏ) ఆధ్వర్యంలో ఆదివారం ఏలూరు నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి సంగీత శ్రోతులను అలరించింది. విజయవాడకు చెందిన సంగీత కుటుంబ వారసులైన మల్లాది శివానంద యశస్వి ఆలపించిన కృతులు ఆద్యాంతం విచ్చేసిన వీక్షకులను తన్మయత్వంలోకి తీసుకెళ్లాయి. వైలెన్ కుమారి మల్లాది సింధు రాజేశ్వరి మృదంగం, మల్లాది అరవింద్ కార్తీక్ లు అందించిన వాయిద్య సహాకారం హనుమంతరావు ఘటం వాయిద్యం అద్భుత రీతిన కొనసాగింది. ముందుగా విచ్చేసిన అందరికీ సంగీత కళాకారులను డాక్టర్ గుడిపాటి లలితా శర్మ అందరికీ పరిచయం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఏ) మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కళారత్న కెవి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు.తదుపరి సంగీత కళాకారులకు సంస్థ పక్షాన చిరు సత్కారం, అలాగే ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన డాక్టర్ గుడిపాటి లలితా శర్మ ,యర్రా సోమలింగేశ్వరరావు ను సంస్థ పక్షాన సత్కరించడం జరిగింది. సంగీత కళాకారులకు కెవిఎస్ ట్రస్ట్ తరఫున జ్ఞాపికలను బహుకరించడం జరిగినదిఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సహాయ కార్యదర్శి వేమా కోటేశ్వరరావు కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్యకాంతరావు సహాయ కార్యదర్శి ఎల్ వెంకటేశ్వరరావు (ఎల్ విఆర్), సభ్యులు వి.వి వి హనుమంతరావు కొమ్మన కొండబాబు,డి హేమ సుందర్,ఏ పార్వతీ రామచంద్రన్ పైడి భీమేశ్వరరావు కడియం ప్రసాద్ బాబు,ఏ రంగవర ప్రసాద్ ఎం సూర్యనారాయణ యాదవ్ పెదపాటి రామకృష్ణ ఏ జయలక్ష్మి టి లోకేశ్వరరావు జిల్లెల్లమూడి వరప్రసాదరావు కె సాంబశివరావు అధిక సంఖ్యలో సంగీత అభిమానులు కళాకారులు కళాభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఆళ్లనానిపై కోర్టు ఆదేశాలతో కేసు

**ఏలూరు, మేజర్‌న్యూస్** : మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్ల నాని, మరికొందరిపై త్రీటౌన్ పోలీసు స్టేషన్లో ఛీటింగ్ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల సార్వత్రిక ఎన్ని కల సమయంలో శాంతినగర్ లక్ష్మీకృష్ణ రెసిడెన్సీ అపార్టుమెంట్లో వైసిపి నాయ కుడు దిరిశాల వరప్రసాద్ తదితరులతో కలిసి శాంతినగర్‌కు చెందిన అవుటు పల్లి నాగమణి ప్రచారంలో పాల్గొన్నారు. 4వ అంతస్తులో ప్రచారం ముగించు కొని కిందకు దిగేందుకు అందరూ లిఫ్ట్ ఎక్కారు. అది ఫెయిలై కిందకు పడి పోవడంతో అందరూ ఒకరిపై ఒకరు పడిపోయారు. ఈ క్రమంలో నాగమణికి గాయాలు కావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. సచివాలయ వాలంటీర్లు కూడా ఉన్నందున ఎన్నికల సంఘంతో ఇబ్బందులు వస్తాయని విషయాన్ని బయటకు పొక్కనీయలేదు. బాధితురాలు నాగమణికి వైద్య ఖర్చులు పెట్టు కుంటామని, ప్రమాద బీమా వచ్చేలా చేస్తామని, ఆర్థికంగా కుటుంబాన్ని ఆదు కుంటామని అప్పట్లో ఆళ్ల నాని హామీ ఇచ్చారు. తరువాత పట్టించుకోలేదు. నష్టపరిహారం కూడా రాలేదు. బాధితురాలు గట్టిగా అడగగా నాయకులు బెదిరించారు.

తరువాత నష్టపరిహారం ఇవ్వకపోగా.. పట్టించుకోకపోవడంతో బాధితురాలు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీ సులు శనివారం రాత్రి ఆళ్ల నాని, దిరిశాల వరప్రసాద్, సుధీర్ బాబు, జీలూ ఖాన్, కురెళ్ల రాం ప్రసాద్, ప్రైవేటు వైద్యులు సునీల్ సందీప్, లక్ష్మీకృష్ణ రెసి డెన్సీ ప్రెసిడెంట్, సెక్రటరీలపై కేసు నమోదు చేశారు.

# త్యాగధనులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :**పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్ర ప్రదేశ్ జీవనాడి, పోలవరం నిర్వాసితులు త్యాగధనులు, సర్వస్వం త్యాగం చేసి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరిస్తున్నారు. ఈ మాట ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రభుత్వం ఉన్నా అఆ ముఖ్యమంత్రి, మంత్రులు ఎంపీలు ,మ్మెల్యేల వరకు ఇదే మాట చెబుతున్నారు తప్ప. పోలవరం న్యాయం కంటే అన్యాయం జరుగుతుందని కుక్కునూరు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు విమర్శించారు. ఉమ్మడి రాష్ట్ర లో ముఖ్యమంత్రిగా పనిచేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి వరకు అందరూ పోలవరం నిర్వాసితులను మోసగిస్తూనే ఉన్నారు. ఏళ్లు గడుస్తున్న పరిహారం ఇవ్వకపోగా, పోలవరం నిర్వాసితులు అనేక రకాలుగా మోసగిస్తూనే ఉంది. పోలవరం నిర్వాసితులకు జంగారెడ్డిగూడెం మండలం చల్ల వారి గూడెం పునరావస కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం లో భూములకు,ఇళ్లకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించింది. ఇక్కడే మోసం ప్రారంభం అయింది. రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉందని గ్రామసభ సమయంలో పోలవరం నిర్వాసితలకు అధికారులు తెలియజేయలేదు .ఇల్లు,స్థలం వద్దు అనుకుంటే నగదు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మొదటి గ్రామ సభలో అధికారులు చెప్పడంతో చాలామంది ఇల్లు, స్థలం వద్దని వాటి బదులు నగదు చెల్లించాలని చాలామంది నిర్వాసితులు దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల కాలంలో కొందరు చింతలపూడి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో తమ స్థలని,ఇంటిని రిజిస్ట్రేషన్ చేపించుకుంటే సుమారు పది లక్షల వరకు వాల్యూ వస్తుంది. ఇంటి స్థలం, ఇల్లు వద్దనుకుంటే ప్రభుత్వం మాత్రం రూలు 3:85 (మూడు లక్షల యనభై ఐదు వేలు మాత్రమే) ధర నిర్ణయించి నిర్వాసితులకు చెల్లిస్తామని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. ఈ విధంగా చూస్తే ప్రతి నిర్వాసితుడికి సుమారు 6లక్షల వరకు నష్టపోతున్నారు.

చల్లవారిగూడెంలో సుమారు 6 గ్రామాల నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తుంది. ఈ ఆరు గ్రామాల నుంచి ఒక గ్రామంలో సుమారు 150 నుంచి 300 మంది వరకు తమకు ఇంటి స్థలం ,ఇల్లు వద్దని తమకు నగదు రూపేనా చెల్లించాలని మొదటి గ్రామ సభలో అధికారులకు తెలియజేసి నష్టపోయారు .మొదటిసారి జరిగిన గ్రామ సభలో అధికారులు చల్లవారి గూడెంలో భూములకు రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉందని చెప్పకపోవడమే ఎందుకు ప్రధాన కారణం . 2017 నుంచి 2024 వరకు సుమారు 10 పైనే గ్రామ సభలు అధికారులు ఏర్పాటు చేశారు. ఏ ఒక్క గ్రామసభలో కూడా అధికారులు చల్లవారిగూడెంలో ఇంటి స్థలానికి ,ఇంటికి రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉందని చెప్పకపోవడం వలన వందల మంది నిర్వస్తులు సుమారు ఆరు లక్షల పైనే నష్టపోతున్నారు అని కుక్కునూరు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు పేర్కొన్నారు. ఇల్లు, స్థలం వద్దన్నవారికి కూడా రిజిస్ట్రేషన్ లెక్క ప్రకారం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం 10 లక్షల వరకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే సుమారు 1000 మంది నిర్వాసితులకు కోట్లల్లో నష్టం జరుగుతుంది .రాష్ట్ర అభివృద్ధి కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను సమానంగా పరిహారం చెల్లించి ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.